గిరిజన బిడ్డలకు సత్వర వైద్యం అందించండి

– రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

విశాలాంధ్ర – అరకులోయ: అరకులోయలోని వంద పడకల ఏరియా ఆసుపత్రిలోని చిన్న పిల్లల వార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం, ఆది లక్ష్మి, త్రిపర్ణలు మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలోని సదరం ధృవీకరణ పరీక్షలు జరుపుతున్న పిల్లల తల్లిదండ్రులు, వైద్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆసుపత్రిలో ఈ ఏడాది ఇంతవరకు నమోదైన ఔట్ పేషెంట్ల సంఖ్య, పిల్లల కేసులు సంఖ్య, వ్యాధుల బారిన పడుతున్న పిల్లల గూర్చి తెలుసుకున్నా రు. అంటువ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు, రక్త హీనత తగ్గించటానికి తీసుకుంటున్న చర్యలపై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హరి, ఇతర శాఖల అధికా రులతో చర్చించారు. ఈ పర్యటనలో ఐసీడీఎస్ పీడీ ఎన్.సూర్యలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, సీఆర్పీఎఫ్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బి.లవకుశ, ఫోరం ప్రతినిధులు కె.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో అవినీతికే అధిక ప్రాధాన్యత

యలమంచిలి టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ

విశాలాంధ్ర – మునగపాక: వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కంటే అవినీతికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని యలమంచిలి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. మండ లంలో నాగులాపల్లి గ్రామంలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్చార్జిలు కొర్రపాటి వీరరాజశేఖర్, మొల్లేటి సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ రాజునాయుడు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరసెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సాధికార కమిటీ మెంబర్ సబ్బి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు రైతు మళ్ళ వరహా నర్సింగరావు, గ్రామ శాఖ అధ్యక్షులు అప్పలనాయుడు, మాజీ ఉప సర్పంచ్ ఆదినారాయణ, బొడ్డేడ ప్రసాద్, పోలమరశెట్టి నూకాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

విశాలాంధ్ర – పాయకరావుపేట: అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వల్లా విలియం కేరి అన్నారు. మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితపై వైసీపీ నాయకులు చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. దళిత మహిళపై లేనిపోని మాటలు అనడం సమంజసం కాదన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై ఆయా గ్రామాల్లో శిలాఫలకాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంగలపూడి అనిత ఎమ్మెల్యేగా ఉన్నపుడు నిధులు తీసుకొస్తే నేటికి పాయకరావుపేట మెయిన్‌రోడ్డు విస్తరణ చేయలేదన్నారు. వంగలపూడి అనితకు వస్తున్న పేరు, పదవులు చూసి ఓర్వలేక పోతున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, ఎంపీటీసీలు మల్లపురెడ్డి రమాకుమారి, కశింకోట సత్తిబాబు, చింతకాయల రాంబాబు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, ఏడిద సురేష్, సూరా సుబ్రమణ్యం, ఎం.దుర్గాప్రసాద్, పి.సూరిబాబు, గంపల చినరాజు తదితరులు పాల్గొన్నారు.

కురపల్లిలో ఆలయ భూములను రక్షించాలని వినతి

విశాలాంధ్ర – పద్మనాభం: ఆలయ భూములను రక్షించాలంటూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ వారి కార్యాలయంలో స్థానిక పీఏసీ ఎస్ చైర్మన్ అముజూరు అప్పారావు వినతిపత్రం అందించారు. పాండ్రంగి పంచాయతీలో కురపల్లి గ్రామంలో 300 సంవత్సరాలు పూర్వం నిర్మించిన శ్రీ రామ చంద్ర రామలింగేశ్వర స్వామి ఆలయంలో దూపదీప నైవేద్యాలు కూడా లేవని, ధూప దీప నైవేద్యాలు నిమిత్తం సుమారు 45 ఎకరాలు కేటాయించారని, ఈ కేటాయించిన భూములలో సుమారు సంవత్సరానికి ప్రతి ఏడాది మూడు పంటలు పండు తాయని, పండించే కౌలు రైతులు ఒక రూపాయి శిస్తు కట్టకుండా పంటలు పండించుకుంటున్నారని అన్నారు. అధికారులు కూడా ఏ సంవత్సరం వేలంపాట వేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. సుమారు 150 కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతం అవుతుందని చేతులు మారుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు పట్టించు కోకపోవడం వల్ల స్వామివారికి దీప దీప నైవేద్యాలు సరిగా జరగడంలేదని దయచేసి ఇకనుంచి జరిపేటట్లు చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు.

జగనాసుర రక్త చరిత్ర పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర – వి.మాడుగుల: జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనాసుర రక్త చరిత్ర బహిరంగం పుస్తకంతో తన క్రూరత్వం బయటపడు తుందన్న అక్కసుతో జగన్ రెడ్డి తన సొంత పత్రికలో తప్పుడు రాతలు రాయిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వల్ల న్యాయం జరగదని, కేసును తెలంగాణ లేదా కర్ణాటక రాష్ట్రాలకు బదలాయి ంచాలని సుప్రీంకోర్టులో వివేకానంద రెడ్డి కుమార్తె మొరపెట్టుకోవడం, హత్య వెనుక సూత్రధారులు ఎవరో తేటతెల్లమవుతుందని పేర్కొన్నారు. వివేక హత్య కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే సిబిఐకి సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, జిల్లా అధికార ప్రతినిధి, మాజీ జెడ్పీటీసీ వి.సత్యవతి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, పుప్పాల రమేష్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు లెక్కల కాసుబాబు, రంజిత్ వర్మ, మజ్జి బాబ్జి, కాళ్ళ రాజు, జెల్లి సూర్యప్రకాశరావు, అప్పాన భాస్కరరావు, వర్మ, సర్వారావు, గండి గోవింద్, పేలూరి రాము, శంకర్రావు, పుట్టా సంతోష్, తనకాల శివ, అప్పారావు పాల్గొన్నారు.

హత్య కేసును విచారించిన డీఎస్పీ

విశాలాంధ్ర – యస్.రాయవరం: మండలంలోని అడ్డురోడ్డులో సోమవారం రాత్రి వైన్ షాపు వద్ద ఒక వ్యక్తి హత్యకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే కొరుప్రోలు గ్రామానికి చెందిన దంటు ప్రవీణ్ కుమార్‌పై అదే గ్రామానికి చెందిన చొప్పా రమణ సోమవారం రాత్రి కత్తితో దాడి చేశాడు. దీంతో ప్రవీణ్‌కుమార్‌ను నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించ డంతో అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ దాడికి పాత గొడవలే కారణమని చొప్పా రమణ తన కూతురు జోలికి వస్తే తమ కుమారుడు దంటు ప్రవీణ్‌కుమార్‌ను చంపేస్తానని బెదిరించాడని మృతుడు తల్లి దంటు సత్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం నర్సీపట్నం డీఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ కేసును నక్కపల్లి సిఐ వి.నారాయణరావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పొన్నాడ ప్రసాదరావు తెలిపారు.

దేశమంతా కురుక్షేత్రం వైపు చూస్తోంది

శారదాపీఠాదిపతి స్వరూపానందేంద్ర స్వామి

విశాలాంధ్ర – పెందుర్తి: విశాఖ శ్రీ శారదాపీఠం పర్యవేక్షణలో కురుక్షేత్ర వేదికగా చేపట్టిన లక్ష చండీ మహా యజ్ఞం విజయ వంతంగా కొనసాగుతోందని పీఠాధి పతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. జాతీయ ప్రముఖులు, హిందూత్వవాదులు యజ్ఞభూమిని సందర్శిస్తున్నారని, యావత్ భారతావని కురుక్షేత్రం వైపు చూస్తోందని స్వామీజీ తెలిపారు. లక్ష చండీ మహాయజ్ఞంలో నాలుగోరోజు మంగళవారం 6976 పారాయణ హెూమాలు నిర్వహించారు. 2వేల మందికి పైగా బ్రాహ్మణులు ఈ క్రతువులో పాల్గొన్నారు. గుంతి మాత ఆశ్రమాన్ని సందర్శించిన పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు శ్రీచక్రానికి నవావరణ అర్చన సందర్భంగా హారతులు ఇచ్చారు. హర్యానా చీఫ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ డీఎస్ దేశి, ఆర్ఎస్ఎస్ ప్రాంతీయ సంచాలక్ పవన్ జిందాల్ తదితర ప్రముఖులు లక్ష చండీ మహా యజ్ఞంలో పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర – కొమ్మాది: మధురవాడ బక్కన్నపాలెం రోడ్‌లో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. శ్రీ చైతన్య పాఠశాలల రీజనల్ ఇన్చార్జ్ అహ్మద్ అలీ పాల్గొన్నారు. విద్యార్థులు రన్నింగ్ రేస్, సాకరేస్, బాల్ ఆన్ ది గ్లాస్, హెూలా హూప్ రిలే ఆటలలో పాల్గొని తమ సత్తాను చాటారు. గెలుపొందిన విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్స్ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సందీప్, ఉత్తరాంధ్ర శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ దీప్తి తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర – పాడేరు: వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక వీఆర్‌ఏలు తహశీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. కనీస వేతన 26000 ఇవ్వాలని, వీఆర్‌ఏల నామినీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అర్హులైన వీఆర్‌ఏలకు వీఆర్వోలు, ఓఎస్, వాచ్మెన్ డ్రైవర్‌గా పదోన్నతులు కల్పించాలని కోరారు. డీఏ రికవరీ ఆపాలని, వీఆర్‌ఏలకు ముఖ ఆధారిత హాజరు మినహాయించాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ నాయకులు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు

విశాలాంధ్ర – కె.కోటపాడు: మండల కేంద్రమైన కె.కోటపాడులో రూ.కోటి యాభై లక్షలతో వివిధ కులాల వారికి పలు అభివృద్ధి పనులు మంజూరు చేయగా అవి శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రత్యేక శ్రద్ధతో ఆరు కమ్యూనిటీ హాళ్లు మంజూరు చేశారని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ తెలిపారు. గొల్లపేట, దిగువ ఎగువ యాతపేటలో, రెల్లి పేట, మెట్టుజంగాలకు ఒక్కొక్క కమ్యూనిటీ హాలుకు ఎనిమిది లక్షల రూపాయలు మంజూరు చేయగా, పద్మశాలి భవన్‌కు 15 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే 13 లక్షలతో బ్రహ్మంగారి గుడి వద్ద అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపం నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఉగాది నాటికి పనులు పూర్తవుతాయని ఎంపీపీ తెలిపారు.

పైడితల్లమ్మను దర్శించుకున్న డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర – గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజక వర్గం 90వ వార్డు బుచ్చిరాజు పాలెం గ్రామ దేవత అయిన పైడితల్లి అమ్మవారిని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధనార్చకులు వేద ఆశీర్వచనం పలికారు. పిదప తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట స్థానిక పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

సింహాద్రప్పన్న హుండీ ఆదాయం రూ.1.98 కోట్లు

విశాలాంధ్ర – సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారికి భక్తులు 41 రోజులకు గాను హుండీ ద్వారా సమర్పించిన ఆదాయం రూ.1, 93,38 ,602/-లు చేకూరినట్టు కార్యనిర్వహణా ధికారి వి.త్రినాథరావు తెలిపారు. హుండీ లెక్కింపులో సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు. అదేవిధంగా సింహాద్రి అప్పన్నను ఎమ్మెల్యే గణబాబు దంపతులు, ప్రముఖ సినీ దర్శకులు శంకర్, దిల్ రాజు దర్శించుకున్నారు.

చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర – మాకవరపాలెం: మండలంలోని జి.గంగ వరం చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన బి.అర్జున్‌మూర్తి తదితర రైతులు తహశీల్దార్ ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. జి.గంగవరం సర్వే నెంబరు 76లో 13.79 సెంట్ల విస్తీర్ణంలో చెరువు ఉంది. ఈ చెరువు పూర్తిగా ఆక్రమణల బారిన పడిందని, ఆయకట్టు భూములకు సాగునీరు అందటం లేదని రైతులు తెలిపారు. వరి పంట సాగు చేయలేని పరిస్థితి ఉందని వారంటున్నారు. అధికారులు ఆక్రమణలు తొలగించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

విశాలాంధ్ర – చింతపల్లి: మన్యంలో పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చింతపల్లి పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక సిఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్‌లు సిబ్బందితో కలిసి తహసిల్దార్ కార్యాలయ సమీపంలోని ప్రధాన రహదారిలో ద్విచక్ర వాహనాల టైర్లతో బారికేడ్లు (స్టాపర్లను) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. త్రిబుల్ రైడింగ్, ర్యాష్ రైడింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలను ఎవరు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టిసిఎస్ బృందం గీతం సందర్శన

విశాలాంధ్ర – మధురవాడ: ప్రముఖ ఐటి సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) మానవ వనరుల నియామకపు నిపుణుల బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని మంగళవారం సందర్శించింది. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ సహాయ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, డైరక్టర్ వంశీ కృష్ణ కిరణ్ తదితరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ గీతం, టిసిఎస్‌ల మధ్య సంబంధాలను మెరుగైన రీతిలో కొనసాగిస్తామని తెలిపారు. టిసిఎస్ టాలెంట్ డవలప్ మెంట్ అధిపతి జె.వి.ఆర్.ఎస్ ప్రసాద్, ఆంధ్ర-తెలంగాణ ప్రాంతీయ నియామక అధిపతి ఫర్హిన్ అహ్మద్, హెచ్‌ఆర్ మేనేజర్ కె.రమాకాంత్, ఫాతిమా తదితరులు గీతం తృతీయ సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. టిసిఎస్ సంస్థ ఎంపిక విధానం, సంస్థ లక్ష్యాలు, యువతకు సంస్థలో కల్పిస్తున్న సదుపాయాలు, అంతర్గత శిక్షణ కార్యక్రమాలు గురుంచి వారు వివరించారు. విద్యార్థులు తాము చదివే కోర్సుపై లోతైన అవగాహన కలిగి ఉండాలని, స్వయంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.

వృథాగా పోతున్న తాండవ నీరు

విశాలాంధ్ర – నాతవరం: తాండవ రిజర్వాయర్ ప్రధాన గేట్లు మరమ్మతులకు గురవడంతో లీకేజీల ద్వారా నీరు వృథాగా పోతుంది. రిజర్వాయర్ ప్రధాన గేట్లు మరమ్మత్తులు చేసేందుకు ప్రభుత్వం రూ.9 లక్షలు మంజూరు చేసినప్పటికీ ఈ పనులు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. తాండవ ప్రాజెక్టు ఆధారంగా ఏటా ఖరీఫ్‌లో అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో 52 వేల ఎకరాల్లో వరి పండిస్తారు. గత ఏడాది వర్షాలు అధికంగా కురవడంతో ప్రాజెక్టులో నీటి నిల్వలకు ఢోకా లేదు. దీంతో ఖరీఫ్ సీజన్‌లో వరి సాగుకు శివారు ఆయకట్టు సైతం పుష్కలంగా నీరు సరఫరా చేశారు. ఖరీఫ్‌లో రైతుల అభీష్టం మేరకు నీరు విడుదల చేసి గత ఏడాది డిసెంబరు 4న నిలుపుదల చేశారు. రెండు నెలల వ్యవధిలో అడుగు వరకు నీరు ప్రాజెక్టు నుంచి లీకేజీ ద్వారా వృథాగా పోయింది. ఈ విదంగా నిత్యం బయటకు వృథాగా పోతే నీటి నిల్వలు తగ్గిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ప్రాజెక్టు జేఈ రామకృష్ణ మాట్లాడుతూ గేట్లు మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, విజయవాడ నుంచి నైపుణ్యం కలిగిన మెకానికల్ ఇంజనీర్లు తీసుకొచ్చి పనులు చేసి వృథాగా పోతున్న నీటిని అరికడతామన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ డా ఎ.మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: మార్చి నెలలో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ స్థానిక స్వర్ణ భారతి స్టేడియంను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కౌంటర్స్ ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి పొరపాటుకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, తహశీల్దార్‌లు, రెవెన్యూ, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులను ప్రోత్సహించేందుకు "ఇన్‌స్పైర్ అనకాపల్లి"

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర – అనకాపల్లి: జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను ప్రోత్సహించేందుకు "ఇన్‌స్పైర్ అనకాపల్లి" అనే వెబ్ సైట్‌ను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. జిల్లాలో అంకితభావంతో పని చేస్తున్న ఉద్యోగులకు తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు ఉద్యోగులందరినీ మరింత మెరుగ్గా పనిచేసేలా ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు ఒక ఉద్యోగి విజయ గాధను ఈ వెబ్ సైట్‌లో పొందు పరుస్తారని చెప్పారు. స్ఫూర్తిదాయకమైన కథనాలు ఇన్‌స్పైర్‌అనకాపల్లి.కామ్‌లో పొందుపరచ బడతాయన్నారు. ఈ వెబ్‌సైట్‌ను అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సైక్లింగ్ చేయాలి

విశాలాంధ్ర – సీలేరు: మానవులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సైక్లింగ్ చేయాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే.హిమబిందు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గుమ్మిరేవులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్యాధికారి కెవి.నాగభూషణరావు ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఐదు కిలోమీటర్లు సైక్లింగ్ చేశారు. సైక్లింగ్ చేసిన వారికి మంచి నిద్ర పడుతుందని, ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు నాగలక్ష్మీ, లోవకుమారి, ఎంపిహెచ్‌ఈఓ పోతురాజు, పారా మెడికల్ సిబ్బంది గోవింద్, అప్పారావు, బాలకృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.

కళ్యాణపులోవ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర – రావికమతం: ఈనెల 18, 19, 20 తేదీలలో మహా శివరాత్రి సందర్భంగా కళ్యాణపులోవలో జరిగే కళ్యాణ పోతురాజు బాబు ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ముందస్తు సన్నాహక సమావేశం మంగళవారం స్థానిక కొత్తకోట గ్రామపంచాయతీ కార్యాల యంలో నిర్వహించారు. శనివారం, ఆదివారం వరుసగా రెండు రోజులు ఉత్సవాలకు తరలివచ్చే భక్తుల కోసం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎంపీపీ పైలరాజు, గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు గుమ్ముడు సత్యదేవ్, మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, చోడవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజన నరసింహులు, గ్రామ ఉపసర్పంచ్ దేవ, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి శీలం శంకర్రావు, ఎమ్మెల్యే ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ వెల్లంకి శ్రీనివాస్, భీమ రాతి వెంకట్, కొత్తకోట ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

పుల్వామా అమర జవానులకు ఘన నివాళి

విశాలాంధ్ర – గాజువాక సిటీ/మల్కాపురం: పుల్వామా దాడిలో అమరులైన జవానులకు గాజువాక ఐ స్టాండ్ ఫర్ నేషన్, జై భారత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఫౌండర్ కిషోర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అమరుల త్యాగాలను స్మరించుకోవలసిన అవసరముందని పేర్కొన్నారు. ఉగ్ర వాదుల దాడిలో అవయవాన్ని కోల్పోయిన వీర సైనికుడు షేక్ శుభాన్ జాతీయ జెండాను ఎగురవేసి అమర జవాన్లకు నివాళులర్పించారు. అనంతరం విజ్ఞాన్ కాలేజీ విద్యార్థులు ఎన్.సి.సి. క్యాడెట్స్, షిప్ యార్డ్ కాలేజ్ పూర్వ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.జి.టి.వి.రమేష్, ఎన్ఎస్‌జీ కమాండో నూకరాజు, గాజువాక బీజేపీ నాయకులు బాటాశ్రీను తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సిటీ: బీచ్ రోడ్‌లో ఉన్న అమర వీరుల స్థూపం వద్ద బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ సరిగ్గా నాలుగేళ్ళ క్రితం 2019 ఫిబ్రవరి 14న జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ ఆత్మాహుతి దాడికి పాల్పడిందని, ఈ దాడిలో 40 మంది సైనికులు ప్రాణాలు విడిచారని అన్నారు. జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ పుల్వామా దాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై సర్జికల్ దాడులు చేయించి, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో తిష్టవేసిన ఉగ్రవాద స్థావరాలపై భారత వైమానిక దళం మెరుపు దాడులు చేసిందన్నారు.

చంద్రబాబుతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి

విశాలాంధ్ర – జీకేవీధి: గిరిజన గ్రామాలు అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని పార్లమెంట్ నియోజ కవర్గ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆమె పర్యటించి మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన గ్రామాలకు తారురోడ్లు, అంతర్గత సిసి రహదారులు నిర్మించడం జరిగిందన్నారు. అర్హులందరికీ పక్కా గృహాలు, మరుగుదొడ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సేవా ఈశ్వరమ్మ, ముక్కలి కళ్యాణి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

8వేల మందికి ఉపాధి కల్పనే లక్ష్యం

విశాలాంధ్ర – నాతవరం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో రోజుకు 8వేల మందిపైగా వేతనదారులకు ఉపాధి పని కల్పనే లక్ష్యమని నాతవరం ఎంపిడిఓ యాదగిరీ శ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రోజుకు 6500 మంది వేతనదారులకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఈ నెలాఖరులోగా లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

కాఫీ బకాయిలు ఇవ్వకుంటే 17న ఐటీడీఏ ముట్టడి

విశాలాంధ్ర – అనంతగిరి: కాఫీ రైతులకు బకాయిలు చెల్లించకుంటే ఈనెల 17న ఐటీడీఏ ముట్టడి చేపతామని గిరిజన సంఘం మండల అధ్యక్షులు శివేరి కొండలరావు తెలిపారు. మండలంలోని కివర్ల పంచాయతీ బొంగజా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 60 కోట్ల రూపాయలు కాఫీ రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని, కాఫీ, మిర్యాలుకు గిట్టుబాటు ధర కల్పించి, రూ.2 లక్షలు రుణాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాఫీ రైతు నాగులు, దేముడు, గంగన్న, సోమన్న, దేముడు, లంగుపర్తి సర్పంచ్ సన్యాసిదొర, కివర్ల సర్పంచ్ ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఆర్డీవో భాస్కర్‌రెడ్డి పర్యటన

విశాలాంధ్ర – ఆనందపురం: మండలంలోని వేముల వలస, వెల్లంకి రెవెన్యూ పరిధిలో ఉన్న సీలింగ్ భూమిని భీమిలి ఆర్డీఓ భాస్కర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈఎల్‌సీసీ ల్యాండ్‌లో సాధ్యమైనంత వరకు ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయవచ్చని అన్నారు. ఇంకా కొన్ని ఎల్‌సీసీ ల్యాండ్స్ తనిఖీ చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లోకవరపు రామారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మణికంఠ, మండల సర్వేయర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామచంద్రమ్మ అమ్మవారి పండగ

విశాలాంధ్ర – పరవాడ: మండలం వాడచీపు రుపల్లిలో రామచంద్రమ్మ అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభమ య్యాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. మాజీ మంత్రి బండారు సత్యనారా యణమూర్తి దంపతులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, నాయకులు కూండ్రపు మధు, సారిపల్లి జోగినాయుడు, రమణమూర్తి పాల్గొన్నారు.

గొట్టిపల్లిలో హెల్త్ మేళా ర్యాలీ

విశాలాంధ్ర – భీమిలి: గొట్టిపల్లి గ్రామంలో డాక్టర్ సహనాజ్ సాదియా వారి ఆధ్వర్యంలో హెల్త్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. "ధూమపానం మీ ఆరోగ్యాన్ని కాదు మీ జీవితాన్ని కూడా కాల్చేస్తుంది" "ప్రాథమిక దశలో క్యాన్సర్ గుర్తించండి మీ ఆరోగ్య రక్షించుకోండి" పొగాకు వాడవద్దు క్యాన్సర్ బారిన పడవద్దు" అనే నినాదాలతో గొట్టిపల్లి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం యోగా క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు కె.స్వరాజ్యం, సీహెచ్‌ఓ ప్రీతి పండ, పి.స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్తలు జి.సింహాచలం, నగేష్, ఆశా కార్యకర్తలు రాపర్తి సావిత్రి, కురుమ గంగాభవాని, పి.బంగారమ్మ, జ్ఞానేశ్వర్ రావ్, పైలట్ తాతబాబు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

విశాలాంధ్ర – జి.మాడుగుల: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైకిల్ ఫర్ హెల్త్ ర్యాలీ నిర్వహించారు. వ్యాయామం చేయండి ఆరోగ్యంగా ఉండండి అనే నినా దంతో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సంద ర్భంగా డాక్టర్ శశికాంత్ మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అందువల్ల ప్రతిరోజు తప్పకుండా వ్యాయామం చేసే అలవాటుని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ శశికాంత్, డాక్టర్ రవిచంద్ర శేఖర్, ఎంపీహెచ్‌ఈవో నడిగట్ల ప్రకాష్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

వసతి గృహాల్లో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: ఏజెన్సీలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు, గృహాల్లో తక్షణమే ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. గతంలో పాఠశాలల పునః ప్రారంభం నాటికి ఆయా సంక్షేమ హాస్టళ్లలో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్స్‌లో ఏఎన్ఎం పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చేవారన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్‌లో ఇప్పటికీ ఒక్క ఏఎన్ఎం పోస్ట్ కూడా భర్తీ చేయలేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఏఎన్ఎం పోస్టును భర్తీ చేసి విద్యార్థులకు వైద్య సేవలందించాలని అన్నారు.

మరిడిమాంబ జాతరకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - అనకాపల్లి: పట్టణంలో విజయరామరాజుపేటలో ఈనెల 16వ తేదీన నిర్వహించే శ్రీ మరిడిమాంబ మహోత్సవానికి ఏర్పాటు పూర్తి చేసినట్లు గ్రామ కమిటీ తెలిపింది. మంగళవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో గ్రామ కమిటీ చైర్మన్ ఆళ్ల శివ సత్యనారాయణ, కార్యదర్శి పలక రాము, అధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, కోశాధికారి పిట్ల బుడ్డి శ్వరరావు మాట్లాడుతూ 116 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన శ్రీ మరిడిమాంబ అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, మహిమగల అమ్మవారిగా ప్రసిద్ధిగాంచారని తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమావేశంలో గ్రామ కమిటీ డైరెక్టర్లు కోరుబిల్లి శంకర్రావు, పలక రాము, ఆడారి కుమారస్వామి, బొట్ట చిన్ని యాదవ్ పాల్గొన్నారు

సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టిన జగన్

విశాలాంధ్ర - పాడేరు: వైసీపీ ప్రభుత్వం సంక్షేమాన్ని సంక్షో భంలోకి నెట్టిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని పాడేరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. మంగళవారం గుత్తుల పుట్టు పంచాయతీ చిడిమెట్ట, జి.ముంచంగి పుట్టు పంచాయతీలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వంలో గిరిజన ప్రాంతంలో ఎక్కడ ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఎంతసేపు బటన్ నొక్కుడు కార్యక్రమం తప్ప అభివృద్ధి అనే జాడే కనిపించలేదని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, దప్పోడి వెంకటరమణ, గుత్తుల పుట్టు సర్పంచ్ బాబురావు, వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు పరిధి ఏకేసీ కాలనీ గ్రామదేవత నూకాంబిక అమ్మవారి ఆలయ 16వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అమ్మ వారికి పంచామృత, పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, సేనాపతి తాతబాబు, దండి శ్యామ్, గొంతిన శ్రీను, గవరరాజు, గంటా వర్మ, జెర్రిపోతుల బాబురావు, గుండపు అశోక్, గంట జగన్, జెసిబి శ్రీను ముమ్మిన నూకరాజు, శరగడం హరి సందక గోవిందా, గోర్ల సత్తిబాబు, గణపతి, సోమేష్ పాల్గొన్నారు.

మోతుగూడెంలో గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సతీష్ కుమార్ వారికి అందిన సమాచారం మేరకు అసి స్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే. వి. మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యమ్.అప్పల నాయుడు పర్యవేక్షణలో మోతుగూడెం పోలీస్ స్టేషను ఇంచార్జ్ ఎస్సై బి.యాదగిరి (చింతూరు) వారి సిబ్బందితో కలిసి దబ్బగూడెం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయి పట్టుబడింది. సుకుమామిడి నుండి తెలంగాణా రాష్ట్రంలో వున్న హైదరాబాదుకి రెండు మహేంద్రా ఎక్స్ యూవి 500 కార్స్‌లో 12 ప్లాస్టిక్ బస్తాలలో తరలిస్తున్న తొమ్మిది లక్షల రూపాయల విలువ కల్గిన 300 కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఒడిషాకి చెందిన ముద్దాయిలు రాజు, తనాఫ్ దై, సదాన్నంకరలను అరెస్ట్ చేసి రంపచోడవరం కోర్టుకి తరలిస్తున్నట్లు చెప్పారు. మరో ఇద్దరు ఒడిశాకి చెందిన వ్యక్తులు, ఒకరు హంపోదరు గ్రామం, వై.రామవరం మండలంకి చెందిన ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వట్టబి రామయ్య, హెడ్ కానిస్టేబుల్ సత్తిబాబు, కానిస్టేబుల్ మురళి కృష్ణ, సన్యాసిరావు, ఏ.ఆర్. సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాముల తీర్థమహోత్సవం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామంలో సీతా రాములవారి తీర్థమహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు స్వామివారిని దర్శించుకొని మూడువేలరూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాడ దాలినాయుడు, గండి ముసలినాయుడు, గొర్లి దేవుడుబాబు, యస్.గోవింద్, ఈర్లి కన్నబాబు, గణేష్, మొల్లి రాము, మొల్లి సన్నిబాబు, దొగ్గా బలరాం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా ఒమ్మి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఒమ్మి పైడినాయుడు, కో కన్వీనర్‌గా మజ్జి సోమేశ్వరరావు, కోరాడ శివ, బక్క మోహన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కన్వీనర్ పైడినాయుడు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారంజకమైన పాలన చేస్తుందని, కానీ దీన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పాలనను ప్రజలకు సవివరంగా ప్రతి ఒక్కరు తెలియజేయవలసిన బాధ్యత మనపై వుందన్నారు.

17న మామిడి తోట బహిరంగ వేలం

విశాలాంధ్ర - దేవీపట్నం: మండలంలోని ఇందుకూరు పంచాయతీ ఎమ్ రావిలంక గ్రామ శివారులో గల ప్రభుత్వ స్వాధీనంలో ఉన్నటువంటి సర్వే నెంబర్ 80లో 6ఎకరాల 55సెం. విస్తీర్ణంలో గల మామిడి తోట ఫలసాయ హక్కుల కోసం ఈ నెల 17న తోట ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని తహశీల్దార్ పి రామకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.

యథేచ్ఛగా అక్రమ కలప రవాణా

విశాలాంధ్ర - దేవీపట్నం: గత కొంతకాలంగా కలప స్మగ్లర్లు యథేచ్ఛగా అటవీ ప్రాంతం లో విలువైన అటవీ సంపదను తెగనరికి తరలించేస్తుంటే సంబంధిత అటవీశాఖ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు, గిరిజన సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. మండలంలోని పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురౌతున్న ప్రాంతాల్లో, కొండల్లో విలువైన అటవీ సంపదను వ్యాపారులు ట్రాక్టర్లు, వ్యానులలో రేయింబవళ్ళు తరలించేస్తున్నారు. దామన్న పల్లి, పురుషోత్త పట్నం, ఇందుకూరు అటవీ సెక్షన్ల పరిధిలోని అటవీప్రాంతం నుంచి ఈ అక్రమ కలప రవాణా సాగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

షార్టుసర్క్యూట్‌తో కారు దగ్ధం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలంలో షార్టు సర్క్యూట్ కారణంగా ఒక కారు దగ్ధమైంది. అన్‌రాక్ కంపెనీలో ఇంజనీరుగా పని చేస్తున్న విజయ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎదురుగా గల ఒక ఇంట్లో నివాసం ఉంటున్నారు. సోమవారం రాత్రి కారు పార్కు చేశారు. మంగళవారం తెల్లవారుజామున కారులో మంటలు వ్యాపించాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే వచ్చి మంటలను అర్పారు. అయితే ఈ ప్రమాదంలో కారు మొత్తం దగ్ధమైంది.

నల్లమారమ్మతల్లి జాతర మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం కొండల అగ్రహారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నల్లమారమ్మ తల్లి జాతర మహోత్సవాలు మంగళవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం అమ్మవారి పండుగ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను కొండల అగ్రహారంలో ఊరేగించారు. ఈ ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త గూడూరు వెంకటరాజు, గ్రామ నాయకులు చిటికెల వెంకటరమణ, పోలిరెడ్డి వెంకటరమణ, ఈశ్వరరావు, చిన్న తదితరులు సమీక్షిస్తున్నారు.

ఉపాధ్యాయులు నైపుణ్యం పెంచుకోవాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు: విద్యార్థులకు బోధించే పాఠాలు సులువుగా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు నైపుణ్యం సాధించాలని భీమిలి డైట్ లెక్చరర్ నాగేశ్వరరావు, జిల్లా నోడల్ హెచ్ఎం గిరి తెలిపారు. మంగళవారం ఎ.కోడూరు, కె.కోటపాడు జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సమా వేశంలో మాట్లాడుతూ బోధనలో అనేక మార్పులు వస్తున్నాయని వాటికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదివలసిన అవసరం ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

విశాలాంధ్ర - చింతూరు: మండల కేంద్రంలోని మంగళవారం ఐటీడీఏ నుండి వైద్యులు, విద్యార్థులు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కారం కన్నారావు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్లు ప్రారంభిం చిందని అన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా ప్రతి గ్రామస్థాయిలో వైద్యులు ఉంటారని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తులసిపాక మెడికల్ ఆఫీసర్ ఉదయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ డైరీ ని మంగళవారం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ పి. రాజబాబు, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరు సతీష్, వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్ కుమార్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే. వెంకటేశ్వరరావు, జోనల్ అధ్యక్షులు ఐవి రమణమూర్తిలతో పాటు డిసిపిలు సంజీవ్ కుమార్, నరేందర్ రెడ్డి, అసోసియేషన్ నేతలు సహబాన్ శాస్త్రి, అరుణ వల్లి, సిహెచ్ రఘునాథరావు, దావాల శ్రీనివాస్, పాత్రో, తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పరవాడ: మండల కేంద్రం పరవాడలో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మంగళవారం డీఆర్ఓ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఎన్టీపీసీ, ఫార్మాసిటీతో పాటు చిన్న తరహా పరిశ్రమల్లో సుమారు 40 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని, వారికి వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆసుపత్రి వెంటనే ప్రారంభించాలని కోరారు. గత నాలుగు సంవత్సరాల క్రితం పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసినప్పటికీ నేటికీ అది తెరుచుకోలేదని పత్రికల్లో వచ్చిన వార్తను చూసి అవాక్కయ్యామని పేర్కొన్నారు. ఈఎస్ఐ ఏర్పాటు అగ్రిమెంట్‌పై సంతకాలు చేసిన అధికారుల నుండి నాలుగేళ్లుగా చెల్లించిన అద్దెను వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బి. సింహాచలం, ఎస్.సీతారాం ఉన్నారు.

ఆర్కే బీచ్‌లో టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ప్రారంభం



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రంలో 20 టూరిస్ట్ పోలీస్ స్టేషన్‌లను పర్యాటక ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. విశాఖ నగరంలోని ఆర్.కే బీచ్ వద్ద ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీస్ స్టేషన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, హెూం శాఖ, విపత్తు నిర్వహణ మంత్రి తానేటి వనిత, రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిలు మంగళవారం ఉదయం వర్చువల్‌గా ప్రారంభించారు. ఆర్.కే బీచ్ వద్ద టూరిస్ట్ పోలీస్ స్టేషన్ యొక్క శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ఈ సేవలను నగర పోలీస్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం సుమారు కోటి పది లక్షలకుపైగా పర్యాటకులు ఈ బీచ్‌ను సందర్శిస్తారని, పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ టూరిస్ట్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు సిపి తెలియజేశారు. లారస్ కంపెనీ సి.ఎస్.ఆర్ (కార్పొ రేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో నిర్మించారని, టూరిస్ట్ పోలీసులు మరింత విస్తృతంగా విధులు నిర్వర్తించుట కొరకూ రెండు (సాగర్) సాండ్ పెట్రోలింగ్ వాహనాలను, పది పోలీస్ పేట్రోల్ ద్విచక్ర వాహనాలను నగర పోలీస్ డిపార్ట్మెంట్‌కు అందజేసినట్లు తెలియజేశారు. సేవలు పొందేందుకు 9490617924, 9493336633ను సంప్రదిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులు, టూరిస్ట్ పోలీసు సిబ్బంది, ఇతర అధికారులూ పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బంది శత శాతం విధులు నిర్వహించాల్సిందే

- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

విశాలాంధ్ర - అరకులోయ: జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది, అధికారులు శత శాతం విధులు నిర్వహించి పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం, కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ అన్నారు. జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా అరకు రవ్వల గూడలోని అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లల ఎదుగుదలకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. కోడి గ్రుడ్ల బరువు, నాణ్యతను పరిశీలించి స్టాక్ రికార్డులతో స్టాక్‌ను సరిపోల్చారు. అనంతరం సీతారాం, ఆదిలక్ష్మి త్రిపర్ణలు మాట్లాడుతూ ప్రభుత్వాలు పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా బలవర్ధకమైన ఆహారాన్ని బాల్యం నుండే అందించాలన్న ఏకైక లక్ష్యంతో ఏర్పాటైన అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది బాధ్యతా యుతంగా విధులు నిర్వహించకుండా, గైర్హాజరీలు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తుండడం బాలల హక్కుల పరిరక్షణకు విఘాతంగా కల్పిస్తున్నట్లు అందుతున్న ఫిర్యాదులు బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.సూర్య లక్ష్మి, సిడిపిఓ కే.శారద, సూపర్ వైజర్ అరుణ శ్రీ, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, జిల్లా సీఆర్పీఎఫ్ కన్వీనర్ డాక్టర్ బి.లవకుశ, అరకు మండల కన్వీనర్ కె.ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చీడివలస-బొంగిజ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని కివర్ల పంచాయతీలో అర్థాంతరంగా ఫారెస్ట్ అధికారులు ఆపిన చిడివలస నుండి బొంగిజ రోడ్డు నిర్మాణం పూర్తి చేయలని జెడ్పీటీసీ దీసరి గంగరాజు అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలోనే జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర సహకారంతో అనంతగిరి మండలంలో 10 కోట్లా రూపాయలతో 5 రోడ్లు మంజూరయ్యాయని, లంగుపర్తి పంచాయతీ చీడివలస గ్రామం నుండి కివర్ల పంచాయతీ బొంగిజ గ్రామం వరకు 2 కోట్ల 40 లక్షలతో రోడ్డు మంజూరై రోడ్డు పనులు చకచక జరుగుతుండగా జీనబాడు ఫారెస్ట్ రేంజ్ అధికారులు జేసీబీ మిషన్ తదితరాలను తీసుకువెళ్లడంతో పనులు నిలిచిపోయాయన్నారు. వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కివర్ల సర్పంచ్ పుట్టబోయిన ముత్యలమ్మ, లంగుపర్తి సర్పంచ్ సివేరి సన్యాసిరావు దొర, వేంగడ మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు, సీపీఎం మండల కార్యదర్శి సోమేల నాగులు, చొంపి వెంకటరావు, సూకూరు గంగన్న, పుట్టబోయిన దేముడు, పి.సోమన్న, కురిడెబోయిన లచ్చన్న, బొంగిజ గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

బిల్లులు అడగవద్దు... బిల్డింగ్‌లు కట్టండి

విశాలాంధ్ర - పాయకరావుపేట: బిల్లులు అడక్కండి బిల్డింగ్‌లు మాత్రం త్వరగా పూర్తి చేయండని పంచాయతీరాజ్ ఏఈ కచేరి అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఇసరవు పార్వతి అధ్యక్షతన స్థానిక స్త్రీశక్తి భవనంలో జరిగింది. ఈ సమా వేశంలో ఒక్కొక్క అధికారి వారి వారి శాఖ వివరాలు వెల్లడిస్తూ వచ్చారు. పంచాయతీ రాజ్ ఏఈ కచేరి మాత్రం పై విధంగా ప్రసంగించారు. బిల్లులు చేయక పోతే బిల్డింగ్‌లు ఎలా పూర్తవుతాయని సభ్యులు సమా ధానం ఇచ్చారు. గత మూడు పర్యాయాలు జరిగిన సమావేశాలకు తహశీల్దార్ రాకపోవడంపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. మంగవరం డీలర్ బియ్యం అమ్ముకొని బియ్యంకు బదులుగా డబ్బులు ఇస్తే ఏం చేస్తున్నారని డీటీని ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖ నుండి నిధులు విడుదల చేసి మూతా కాలువ అభివృద్ధి చేయా లని, 104 వాహనాలు అన్ని గ్రామాలకు వచ్చేలా చూడా లని, రోడ్డు ఆక్రమణలు తొలగించాలని సర్పంచ్‌లు కోడా కోటేశ్వరరావు, వంకా వెంకటరమణ, వన్నీరు పాపా రావు, గారా కృష్ణప్రసాద్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, వైఎస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి, ధనిశెట్టి మాధవి, ఎంపీడీఓ సాంబశివరావు, ఈఓపీఆర్‌డి చంద్రశేఖర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనాసుర రక్త చరిత్ర పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ జిల్లా టీడీపీ కార్యాలయంలో జగణాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని టీడీపీ నేతలు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీడీపీ విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి కేసులో దోషుల్ని శిక్షించాలని, గొడ్డలిపోటుని గుండెపోటుగా చిత్రీకరించిన ఎంపీ విజయసాయిరెడ్డిని విచారించాలన్నారు. ఎన్నికల్లో వైసీపీ సానుభూతి పొందేందుకు హత్య జరిగినట్లు తెలు స్తుందన్నారు. ఐ ప్యాక్ టీం ప్రశాంత్ కిషోర్‌ని సీబీఐ విచారించాలని, జగన్ తల్లి విజయమ్మ ప్రచారంలో పదే పదే హత్యల కోసం మాట్లాడారన్నారు. జగన్ సింపతి కోసం కోడి కత్తి డ్రామా ఆడారని, రాజకీయ లబ్ది కోసమే వివేకానంద రెడ్డి హత్య జరిగిందన్నారు. ఈ సమావేశంలో విశాఖ తూర్పుశాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు లొడగల కృష్ణ, పుచ్చ విజయ్ కుమార్, ఆరెటి మహేష్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎం.ప్రణవ్ గోపాల్, బిసిసెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్, జిల్లా నాయకులు ఆళ్ల శ్రీనివాసరావు, కోనేటి సురేష్, నడిగట్ల శంకర్రావు, ఈశ్వరరావు, గుమ్మడి గణేష్, బి.మోహన్ రాజు, కొండలరావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఎడ్లబండ్ల పందెం విజేత కే.జె.పురం..

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని దామునాపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ దేవత శ్రీ పరదేశమ్మ తీర్థ మహోత్సవం సందర్భముగా జిల్లా స్థాయి ఎడ్లు బళ్లు, గుర్రపు పందాలు నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు. వేకువ జాము నుండి భక్తులు, మహిళల చే అమ్మ వారికి శ్రీ సూక్త పూర్వకముగా పంచామృత, కుంకుమ అభిషేకములు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు పారుపూడి వెంకట సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. జిల్లా స్థాయి ఎడ్లు బళ్ల పందాల్లో ప్రథమ బహుమతి రూ.12,000, ద్వితీయ బహుమతి రూ.10,000లు కె.జె.పురం కు కొయిలాడ మోహన్ గెలుపొందగా, మూడవ బహుమతి రూ.8,000లు చుక్కపల్లి కి చెందిన అద్దేపల్లి పాలవెల్లి, నాలుగవ బహుమతి రూ. 6,000లు బి. కొత్తూరు కి చెందిన మురుకుతి శంకరరావు, ఐదవ బహుమతి రూ. 4,000లు దండి సురవరం కు చెందిన మరిడిమాంబ గెలుపొందారు. అలాగే జిల్లా స్థాయి గుర్రపు పందాల్లో మొదటి బహుమతి రూ. 8,000 లు, శ్రీరాంపట్నంకు చెందిన బాలాజీ టాగూర్, రెండ బహుమతి రూ. 6,000 లు, మూడవ బహుమతి రూ.4,000 లు, సింగపూర్ సత్యనారాయణ (జ్వాల), నాలుగవ బహుమతి రూ. 3,000 లు చౌడాంభికా (విక్రమ్), ఐదవ బహుమతి రూ. 2,000లు గుమ్మడి గణేష్ (సేతు)లు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. మాజీ సర్పంచ్ లు బలిరెడ్డి సత్యారావు, పాతాళం శ్రీను, గ్రామస్థులు సహాయ సహకారాలతో ఉత్సవాన్ని నిర్వహించామని తెలియజేశారు.

జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - ఆనందపురం: పుల్వామా ఘటనలో మృతి చెందిన సైనికులకు ఆత్మ శాంతి చేకూరాలని కోరుతూ భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో మంగళవారం ఆనందపురం జంక్షన్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న కాశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో మన సైనికులపై ఉగ్రవాది దాడి జరిగిందని, ఈ దాడిలో దేశం కోసం మన సైనికులు 40 మంది చనిపోయారన్నారు. వారికి ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బి.వి.కృష్ణయ్య, దుక్క వెం కట్, మజ్జి శ్రీను, తమ్మిన అప్పలరాజు, మీసాల నాగేశ్వరరావు, తైలం రఘు, నాగోతి నాయుడు, పోతిన అనురాధ, పిళ్ళా శ్రీను, జగపల్లి నాని, ఆకుల అభి, దుర్గ నరసింహనాయుడు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ సీజ్

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో అరబుపాలెం గ్రామం సమీపంలో ఏర్పాటు చేసిన అమృత వాటర్ ప్లాంట్‌ను సంబంధిత అధికారులు తనిఖీ చేశారు. నిబంధనలు పాటించకుండా బి.ఐ.ఎస్ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు లేకుండా వాటర్ ప్లాంట్‌ను కొనసాగించడం పట్ల నిర్వాహకులను ప్రశ్నించారు. అనుమతులు లేకపోవడంతో అమృత వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేశారు. అనకాపల్లి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరివేక్షణలో మునగపాక ఇన్చార్జ్ తహశీల్దార్ వినయ్, ఆర్ఐ రమేష్ సమక్షంలో జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసి నాణ్యత లోపించడంతో వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేసారు.

కెరియర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పెందుర్తి: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఎన్ఈ ఫ్లోరా తెలియజేశారు. జేఎన్టీయూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సాంబయ్య హాజరై విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఎంప్లాయిబిలిటీ, ఎంప్లాయ్మెంట్ అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ ఎన్ఈ ఫ్లోరా, కళాశాల సెక్రటరీ టి.థియపిల్లస్‌లు డాక్టర్ సాంబయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బాల్బన్, ఏ.ఒ.రవి బాబు, కోఆర్డినేటర్ కె.రవి, పావని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి

విశాలాంధ్ర - పెందుర్తి: సబ్బవరం మండల కేంద్రంలోని న్యాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం దామోదర్ సంజీవయ్య 102 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. న్యాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె.మధుసూదనరావు స్వర్గీయ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య అణగారిన వర్గాలనుంచి వచ్చినప్పటికీ స్వయం కృషి, పట్టుదలతో ఉన్నత పదవులు అధిరోహించారన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆఫ్ ఏమినెన్స్ ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్, ఆకడిమిక్ డైరెక్టర్ డాక్టర్ దయానంద మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు రామారావు మృతి

విశాలాంధ్ర - చింతపల్లి : బంధబయలు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు సురగం రామారావు మంగళవారం మృతి చెందారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన స్వగ్రామమైన బంధబయలులో సాయంత్రం తుది శ్వాస విడిచారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించబడునని కుటుంబ సభ్యులు తెలిపారు.

30లీటర్ల సారాతో ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం అప్పన్నదొరపాలెం గ్రామంలో 30లీటర్ల నాటుసారాను పట్టుకొని ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. గుడివాడ అప్పలనాయుడు, గుడివాడ అప్పలనాయుడు తండ్రి దేముడు, ఇటంశెట్టి రాజుబాబు, పైడియ్యనాయుడులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

అందుబాటులోకి ఒప్పోరెనో8 టి 5జి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ డివైజ్ బ్రాండ్ ఒప్పో నేడు భారతదేశంలో రెనో8 టి 5జిని రూ.29, 999 ధరలో విడుదల చేసింది. ఆర్ అండ్ డి వినియోగ దారు అనుభవాన్ని అందించే స్మార్ట్‌ఫోన్‌ను ఉత్పత్తి చేసేందుకు సాంకేతిక ఆవిష్కరణలకు బ్రాండ్ల నిబద్ధతకు ప్రసిద్ధి చెందింది. రెనో8 టితో, ఒప్పోవినియోగదారులకు ప్రీమియం రెనో అనుభవాన్ని సృష్టించేందుకు డిజైన్, డిస్‌ప్లే, కెమెరా, పనితీరు బ్యాటరీలో స్వదేశీ సాంకేతికతలతో స్మార్ట్‌ఫోన్ హార్డ్‌వేర్‌ను మెరుగుపరిచింది. స్క్రీన్ కచ్చితమైన 56-డిగ్రీల వంపు మరియు 1.9 మి.మీ. ఆర్క్ ఎత్తును కలిగి ఉంది.

ఉపాధి కూలీలకు వైద్యం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండలంలోని జాలంపల్లి పంచాయతీలో ఉపాధి కూలీలకు వైద్య సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించారు. స్థానిక కొండ చెరువు వద్ద 150 మంది ఉపాధి కూలీలు ఉండగా వారిలో 86 మందికి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను, ఐరన్ టాబ్లెట్స్‌ను కూడా అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ ధార మల్లేశ్వరి (చిన్ని), హెల్త్ అసిస్టెంట్ సీతారామరాజు, మెడికల్ సిబ్బంది, ఎమ్ఎల్‌హెచ్‌పి వసంత, ఆశాలు, వీఆర్పీ పెంటన్నదొర తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సహాయం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని తిమ్మాపురం గ్రామ శివారు కోనవానిపాలెం గ్రామంలో అగ్నిప్రమాదంలో పురిల్లు దగ్ధం అయిన బాధితులకు సహాయం చేశారు. వివరాల్లోకి వెళ్తే సోమవారం ఉదయం కొర్ని గురువులమ్మ పురిల్లు కరెంట్ షాక్‌తో మంటలు వ్యాపించి పూర్తి దగ్ధం అయింది. విషయం తెలుసుకున్న పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, గ్రామ సర్పంచ్ కర్రి సత్యనారాయణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వియ్యపు సింహాద్రి, కోన దుర్గబాబు, లోవరాజు పాల్గొన్నారు.

పాము కాటుతో మహిళ మృతి

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని బొయితిలి పంచాయతీ చాపగడ్డ గ్రామానికి చెందిన కొర్ర దేవలక్ష్మి (45) సోమవారం కట్టెల కోసం కొండకు వెళ్లగా అక్కడ పాము కాటు వేయడంతో మృతి చెందింది. తనతో పాటు ఉన్న తన పిల్లలు గ్రామానికి చేరుకుని విషయం గ్రామస్తులకు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.